అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

బన్సీలాల్‌పేట్: బన్సీలాల్‌పేట్ డివిజన్ బోయిగూడ సున్నంబట్టీలో శ్రీ ఏడుపాయల కనకదుర్గ దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తన సొంత నిధులతో అమ్మవారి దేవాలయాన్ని నిర్మించారు. అంతకు ముందుకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కె. హేమలత, నాయకులు జి. పవన్‌కుమార్ గౌడ్, వెంకటేషన్, రాజు పాల్గొన్నారు.

ఘనంగా ఆదివాసీల దినోత్సవం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం ఆర్ట్స్ కాలేజీ నుంచి క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియం వరకు ర్యాలీ చేపట్టారు. మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ, పీజీ లా కాలేజీ ప్రిన్సిపల్ డా. గుమ్మడి అనురాధ, ప్రొ.కిశోర్, ప్రొ.నాగేశ్వర్‌రావు, జర్నలిస్టు పాపారావు, ఆదివాసి విద్యార్థులు పాల్గొన్నారు.

ఓయూలో ఘనంగా లైబ్రరీ డే



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రిజిస్ట్రార్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో లైబ్రరీ డేను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆర్ట్స్ కాలేజీ ఈ–క్లాస్ రూంలో జరిగిన కార్యక్రమానికి లైబ్రరీ సైన్స్ విభాగం హెడ్ ప్రొ. వివేక వర్ధన్ అధ్యక్షత వహించగా రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతివెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రంథాలయాలు లేని సమాజాన్ని ఊహించలేమని ఓయూ లైబ్రేరియన్ డాక్టర్ అచల మునిగల్ అన్నారు. కార్యక్రమంలో డా.యాదగిరి, డా.ఏఎస్ చక్రవర్తి, పురుషోత్తం, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీలకు వీసీలను నియమించాలి

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాలని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీలో విలేకరులతో రాష్ట్ర అధ్యక్షులు మణికంఠరెడ్డి కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ వర్సిటీలకు వీసీలు లేనందున పాలనా వ్యవస్థ కుంటుపడిందన్నారు. కార్యక్రమంలో గ్యార నరేష్, నెల్లి సత్య, భగత్ తదితరులు పాల్గొన్నారు.

పీసీబీలో 'ఏక్ పేడ్ మా కే నామ్'



'ఏక్ పేడ్ మా కే నామ్' ప్రచార కార్యక్రమంలో పీసీబీ ఉద్యోగులు

సనత్‌నగర్: 'ఏక్ పేడ్ మా కే నామ్' (అమ్మ పేరిట మొక్కను నాటుదాం) అంటూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో శుక్రవారం ఉద్యోగులు మొక్కలు నాటారు. టీజీపీసీబీ చీఫ్ ఇంజనీర్ రఘు మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాతావరణ కాలుష్యం, వాతావరణ మార్పులు, జీవ వైవిధ్యాన్ని పెంపొందించడంలో చెట్ల ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు. అనంతరం సిబ్బందికి మొక్కలు పంపిణీ చేశారు.

కట్టమైసమ్మ హుండీ ఆదాయం రూ.3.65 లక్షలు

చిలకలగూడ : చిలకలగూడ కట్టమైసమ్మ నల్లపోచమ్మ ఆలయానికి హుండీ ద్వారా రూ. 3.65 లక్షలు ఆదాయం సమకూరింది. సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ, ఈఓ మహేందర్‌గౌడ్, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఆండాళ్, ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ గుంటి కృష్ణల నేతృత్వంలో ఆలయ ప్రాంగణంలో శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. గతనెల 28,29 తేదీలలో చిలకలగూడ కట్టమైసమ్మ ఆలయ బోనాల జాతర జరిగిన నేపథ్యంలో నెల రోజులకు హుండీ ద్వారా లభించిన రూ. 3,65,610 లను బ్యాంకు ఖాతాలో జమచేశారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఇండస్ట్రియల్ విజిట్



సనత్‌నగర్: అశోక్‌కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (సనత్‌నగర్ ఓల్డ్) తొమ్మిదో తరగతి విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా శుక్రవారం సనత్‌నగర్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న రేడియంట్ కేబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన శిక్షణ సంస్థను సందర్శించారు. సంస్థల్లోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ , మెకానికల్ విభాగాలను సందర్శించి అక్కడి యంత్రాల పనితీరును తెలుసుకున్నారు.

ఉత్సవాల్లో అప్రమత్తంగా ఉండాలి

సనత్‌నగర్: త్వరలో రానున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని మహంకాళి ఏసీపీ సర్దార్‌సింగ్ సూచించారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులతో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన సూచనలు జారీ చేశారు. ఉత్సవాలు ప్రారంభమైన నాటి నుంచి నిమజ్జనం ఘట్టం ముగిసేవరకు ఉత్సవ నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి అలజడులు సృష్టించినా చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ పరశురాం తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ, పరిశుభ్రతపై అవగాహన ఉండాలి



మొక్కలు పంపిణీ చేస్తున్న డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య



మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ కంది శైలజ

సనత్‌నగర్: పర్యావరణ పరిరక్షణ...పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జీహెచ్‌ఎంసీ బేగంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య అన్నారు. పద్మారావునగర్ సర్దార్ పటేల్ కాలేజీలో శుక్రవారం నిర్వహించిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య మాట్లాడారు. పర్యావరణ, పరిశుభ్రతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. నిత్యజీవితంలో ప్రజలు ఆచరించే విధంగా చూడాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ ఏసీపీ క్రిష్టఫర్, చీఫ్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ రాంబాబు, ఏఎంసీ ఎ. కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.



చిలకలగూడలో..



మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ మహేశ్వరిశ్రీహరి, చిత్రంలో కాంగ్రెస్ నేత విశాల్ సూదం తదితరులు



బేగంపేట మహిళా డిగ్రీ కళాశాలలో..

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన జీవనం

చిలకలగూడ : పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యపడుతుందని సికింద్రాబాద్ డిప్యూటీ కమిషనర్ సుభాష్‌రావు అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ నేతృత్వంలో బీదలబస్తీలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్ర తి శుక్రవారాన్ని డ్రైడేగా పాటించాలని సూచించా రు. ఏఈ కౌషిక్, వార్డు కార్యాలయ ఇంఛార్జీ సంధ్య, సీఓ ధనశ్రీ , బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పారదర్శకంగా కాంట్రాక్టు వైద్యుల నియామకాలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

గాంధీఆస్పత్రి : సికింద్రాబాద్ గాంధీఆస్పత్రిలో వివిధ కేటగిరీల్లో కాంట్రాక్టు పద్ధతిలో వైద్యుల నియామక ఇంటర్వ్యూల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గాంధీ మెడికల్ కాలేజీలో శుక్రవారం చేపట్టిన నియామక వాక్‌ఇన్ ఇంటర్వ్యూల ప్రక్రియలో నేరుగా పాల్గొని పరిశీలించిన అనంతరం ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. గాంధీ మెడికల్ కాలేజీలో 3 ప్రొఫెసర్, 29 అసిస్టెంట్ ప్రొఫెసర్, 24 సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు, 4 ట్యూటర్ మొత్తం 60 పోస్టులకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు పెద్దసంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యారు. అభ్యర్థులకు 14న నియామక ఉత్తర్వులు అందించనున్నట్లు కలెక్టర్ అనుదీప్ వివరించారు. డీఎంఈ డాక్టర వాణి, గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే ఇందిర, సూపరింటెండెంట్ డాక్టర సీహెచ్‌ఎన్ రాజకుమారి, వైస్ ప్రిన్సిపాల్స్ రవిశేఖర్, వాలియా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

పేదల వైద్య సేవలకు సహకారం



ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

అడ్డగుట్ట: నిరుపేదలకు వైద్య సేవలను అందించేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ అన్నారు. అడ్డగుట్టలోని లోహియానగర్‌కు చెందిన క్రీడాకారుడు మణికంఠ కొంత కాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడు. దీంతో ఆయన శస్త్ర చికిత్స నిమిత్తం పద్మారావుగౌడ్ శుక్రవారం రూ. 75 వేల మేరకు విలువ చేసే ఎల్‌ఓసీ పత్రాన్ని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీకి చెందిన ఎమ్మెల్సీ పొద్దుటూరి రమేష్‌తో పాటు బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవో 33 రద్దు చేయండి

ఉస్మానియా యూనివర్సిటీ: జీవో నంబర్ 33 రద్దు చేసి పాత పద్ధతిలోనే వైద్య విద్య ప్రవేశాలు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చిన జీవో 33 వల్ల మెడికల్ విద్యార్థుల భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. గతంలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు 7 సంవత్సరాలలో 4 ఏండ్లు లోకల్‌లో చదివితే స్థానికులుగా పరిగణించారని, కానీ నేడు ఆ విధానాన్ని పక్కన పెట్టి నీట్ పరీక్ష రాయడానికి ముందు 4 సంవత్సరాలు అనగా 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు లోకల్‌గా చదివితేనే స్థానికంగా పరిగణిస్తామని జీవో నెంబర్ 33లో ప్రభుత్వం పేర్కొందన్నారు. దీంతో స్థానికులే స్థానికేతరులుగా మారి నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం జీవో 33 రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

భక్తి శ్రద్ధలతో ఆలయం ప్రారంభం

పద్మారావునగర్: బన్సీలాల్‌పేట్ డివిజన్ న్యూబోయిగూడలో శ్రీ సీతారామచంద్రస్వామి నూతన ఆలయాన్ని ఘనంగా ప్రారంభించారు. వేద పండితులు మంత్రోచ్ఛరణ మధ్య ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హనుమాన్, లక్ష్మణ సమేత శ్రీ సీతారామచంద్రస్వాముల విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ నిర్వహించారు. కార్యక్రమంలో గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్, కార్పొరేటర్ కె. హేమలత, బీఆర్‌ఎస్ నాయకులు జి. పవన్‌కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. హాజరయ్యారు. ఆలయ కమిటీ ప్రతినిధులు సౌరవ్ జైస్వాల్, అశోక్‌కుమార్, హేమలత, మురళీమోహన్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజాసింగ్

నాగుల పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు

బౌద్ధనగర్: నాగుల పంచమి సందర్భంగా శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీలోని నాగదేవత ఆలయంలో కుటుంబసభ్యులతో కలిసి కార్పొరేటర్ కంది శైలజ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం, భక్తులతో కలిసి పుట్టలో పాలు పోశారు.



నాగ దేవతకు ప్రత్యేక పూజలు



బేగంపేట పాటిగడ్డ నాగదేవత ఆలయంలో..



ఉజ్జయినీ మహంకాళి ఆలయంలో..

సనత్‌నగర్: శ్రావణమాస తొలి శుక్రవారం సందర్భంగా మహాలక్ష్మీ అమ్మవారి ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. నాగపంచమి కూడా కావడంతో నాగ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు, గుడ్లను నైవేద్యంగా సమర్పించారు. సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానం ప్రాంగణంలోని శ్రీమహాలక్ష్మీ అమ్మవారి ఆలయం, బేగంపేట కట్టమైసమ్మ అమ్మవారు. ప్రకాష్‌నగర్ భూలక్ష్మీ అమ్మవారు, అమీర్‌పేట కనకదుర్గమ్మ ఆలయాల్లో శ్రావణ పూజలు వైభవంగా జరిగాయి. భక్తుల సౌకర్యార్థం ఆయా ఆలయ కమిటీల నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

- సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ప్రతియేటా మాదిరిగా అత్తిలి కుటుంబ సభ్యులు పసుపు, కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మాజీ కార్పొరేటర్ అరుణశ్రీనివాస్‌గౌడ్, మహిళా నాయకురాళ్లు పసుపు, కుంకుమార్చనను భక్తిశ్రద్ధలతో జరిపారు.

రసూల్‌పురా: నాగుల పంచమి పురస్కరించుకుని జంట నగరాల్లో ప్రసిద్ధి చెందిన తిరుమలగిరి లాల్‌బజార్‌లోని నాగ దేవాలయానికి భక్తులు శుక్రవారం పోటెత్తారు. హైదరాబాద్, రంగారెడ్డి, ఇతర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో దేవాలయం వద్ద సందడి వాతావరణం కనిపించింది.



తిరుమలగిరి లాల్‌బజార్‌లో..



17 నుంచి ఇండియా వాటర్ వీక్

గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మన్ ముకేష్ కుమార్



కార్యక్రమంలో మాట్లాడుతున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మన్ ముఖేష్ కుమార్

బన్సీలాల్‌పేట్: 8వ ఇండియా వాటర్ వీక్–2024ను సెప్టెంబర్ 17 నుంచి 20 వరకు న్యూఢిల్లీలో నిర్వహిస్తున్నట్లు గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మన్ ముకేష్ కుమార్ వెల్లడించారు. కవాడిగూడలోని సీజీఓ టవర్స్‌లో శుక్రవారం ఇండియా వాటర్ వీక్–2024 పరిచయ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల సంబంధిత అంశాలను చర్చించడానికి జల రంగంలో పనిచేసిన వృత్తి నిపుణులు, విధాన రూపకర్తలు దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మెన్, పోలవరం ప్రాజెక్టు అథారిటీ ముఖ్య కార్యానిర్వాహణాధికారి అతుల్‌జైన్, ఎన్‌డబ్ల్యూడిఏ చీఫ్ ఇంజనీర్ పి. దేవేందర్ రావు, డిప్యూటీ డైరెక్టర్ కె. లలిత, వివిధ రాష్ట్రాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన..

సనత్‌నగర్: దిశా డాన్‌బాస్కో ఆధ్వర్యంలో ఎర్రగడ్డ సెయింట్ థెరిస్సా చర్చి ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. వివిధ రంగాలకు చెందిన 17 కంపెనీల ప్రతినిధులు హాజరై అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 184 మంది ఉద్యోగార్థులు హాజరుకాగా అందులో 76 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఆయా కంపెనీలు ఆఫర్ లెటర్లను అందజేశారు. ముఖ్యఅతిథిగా ఫాదర్ జోస్ హాజరుకాగా దిశా డైరెక్టర్ ఫాదర్ జస్టిన్, ప్లేస్‌మెంట్ కో–ఆర్డినేటర్లు ఐవాన్ వాజ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



నేడు కరెంటు ఉండని ప్రాంతాలు..

సనత్‌నగర్: ఆల్విన్, ఎర్రమంజిల్, సంజీవయ్య పార్కు, బేగంపేట్, గ్రీన్‌ల్యాండ్స్ సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ ఫీడర్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా ఉండదని గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ చరణ్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.

- ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు సుందర్‌నగర్, మోడల్‌కాలనీ, ఉదయం 11 నుంచి 11.30 వరకు ప్రేమ్‌నగర్, ఎర్రగడ్డ మెయిన్‌రోడ్డు, హైదరాబాద్ సెంట్రల్, ఠాకూర్ హరిప్రసాద్ లేన్, బజాజ్ ఎలక్ట్రానిక్స్, పంజగుట్ట మెయిన్‌రోడ్డు
- మధ్యాహ్నం 12 నుంచి 12.30 వరకు బేగంపేట కామత్‌లింగాపూర్, ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్, ప్రకాష్‌నగర్ వాటర్ ట్యాంక్, ప్రశాంత్‌కాలనీ, బల్కంపేట, బీకేగూడ మసీదు, ఈఎస్‌ఐ స్టాఫ్ క్వార్టర్స్
- ఉదయం 10 నుంచి 11.30 వరకు డీకే రోడ్డు, మాజీ గవర్నర్ రోశయ్య నివాస ప్రాంతం, శివబాగ్‌కాలనీ, శాంతిబాగ్, కేకే జోన్ హోటల్, శీష్‌మహల్ థియేటర్, ప్లేగ్రౌండ్, దివ్యశక్తి లేన్
- ఉదయం 11.30నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మాటీవీ బిల్డింగ్, మాటీవీ లేన్, హిందూ ప్రెస్, పుల్లారెడ్డి, స్నేహలత బిల్డింగ్
- మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 వరకు వెంకట్‌ప్లాజా, ఒర్రా జ్యువెలర్స్, కృష్ణ జ్యువెలర్స్, ఎక్సైడ్ బ్యాటరీ లేన్ ప్రాంతం

ప్యారడైజ్ డివిజన్ పరిధిలో..

ఉస్మానియా యూనివర్శిటీ, ఐఐసీటీ, జేమ్స్‌స్ట్రీట్, జమిస్తాన్‌పూర్, సీతాఫలమండీ సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా ఉండదని ప్యారడైజ్ ఏడీఈ ఆదినారాయణరావు తెలిపారు.

- ఉదయం 10 నుంచి 11.30 వరకు ఓయూ డెయిరీ ఫాం, పోస్టాఫీసు, పీటీ, పీజీ కాలేజ్, ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు షిర్డిసాయినగర్, బ్యాంక్ ఆఫ్ బరోడా, స్ట్రీట్‌నెంబర్–1, సూర్యవంశీ అపార్ట్‌మెంట్స్
- మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు మెట్టుగూడ పార్కు, రైల్వే క్లబ్ ప్రాంతం, బీఎస్‌ఎన్‌ఎల్ ఎక్స్ఛేంజ్, అశోకా లైబ్రరీ, బొందలగడ్డ, కృప అపార్ట్‌మెంట్, స్కైలాబ్
- ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు వెస్లీ జూనియర్ కాలేజ్, జవహర్‌నగర్, పార్శి కాంపౌండ్, ఎఫ్ క్లాస్ నల్లగుట్ట
- మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 వరకు బలరాం కాంపౌండ్, సంధ్య హోటల్ ఏరియా, హెరిటేజ్ ఏరియా, మార్కండేయ నగర్, ఎస్‌ఆర్ హాస్పటల్, రాఘవ గార్డెన్, ఉప్పర్‌బస్తీ, బాపన్‌బస్తీ.

కంప్యూటర్ ఉద్యోగ అవకాశాలపై అవగాహన

లాలాపేట: టెక్ మహేంద్ర ఫౌండేషన్, అప్సా స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం శాంతినగర్ చౌరస్తాలో ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ సంస్థ ద్వారా అందిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణా తరగతులపై నిరుద్యోగ యువతకు వివరిస్తూ ఆసక్తి ఉన్న వారి నుంచి పేర్లు నమోదు చేసుకున్నారు. ఆసక్తిగల అభ్యర్థులు 9154990135 నెంబరుకు ఫోన్ చేయాలని కోరారు కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు విజయ్, ప్రతాప్, జయశ్రీ తదితరులున్నారు.



ఘనంగా 'సెయింట్ మేరీస్' ఫ్రెషర్స్ డే వేడుకలు



కంటోన్మెంట్: విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుని, కృషితో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సెయింట్ మేరీస్ సెంటినరీ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ రెవ. ఫా. డా. వినయ్ ఆంథోనీ అన్నారు. సికింద్రాబాద్‌లోని సెయింట్ మేరీస్ సెంటినరీ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మొదటి సంవత్సరం విద్యార్థులను రెండవ, ఆఖరి సంవత్సరం విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య స్వాగతం పలికారు.

శ్రావణమాసం ఆధ్యాత్మిక యాత్ర



శ్రావణమాస ఆధ్యాత్మిక యాత్రలో రాయల సేవా సమితి ప్రతినిధులు

అమీర్‌పేట: రాయల సేవా సమితి ఆధ్వర్యంలో శ్రావణమాసం ఆధ్యాత్మిక యాత్ర నిర్వహించారు. శుక్రవారం ఉదయం బస్సులో బయలుదేరి రత్నాలయం వెంకటేశ్వర స్వామి, వర్గల్ సరస్వతీ ఆలయం, నాచారం లక్ష్మీనర్సింహ స్వామి ఆలయం,ఏడుపాయల వనదుర్గ ఆలయాలను సందర్శించి మొక్కులు తీర్చుకున్నట్లు సేవా సమితి వ్యవస్థాపకులు ఆర్.సి.కుమార్ తెలిపారు. సేవా సమితి సభ్యులు నీమ్‌కర్ రాజేందర్,రమేష్ బాబు, చంద్ర ప్రకాష్,మహిళా సభ్యులు పాల్గొన్నారు.